క్లుప్తంగా

కేఎంసీ గ్రీవెన్స్‌కు 31 ఫిర్యాదులు

ఖమ్మంమయూరిసెంటర్: ఖమ్మం నగరపాలక సంస్థలో సోమవారం నిర్వహించిన గ్రీవెన్స్‌కు నగర ప్రజల నుండి 31 ఫిర్యాదులు అందాయి. కేఎంసీ మేనేజర్ విజయానంద్ ప్రజల నుండి వినతులను స్వీకరించారు. వీటిల్లో అధికంగా రెవెన్యూ విభాగానికి సంబంధించిన ఫిర్యాదులు ఉన్నట్లు అధికారులు వెల్లడించారు.

నియామకం


జైనుల్ పాషా


అబ్దుల్ సమి

ఖమ్మం మామిళ్లగూడెం: జమాతె ఇస్లామి హింద్ ఖమ్మం జిల్లా అధ్యక్షుడిగా జైనుల్ పాషా, ఉపాధ్యక్షుడిగా అబ్దుల్ సమి నియమితులయ్యారు. ఈమేరకు రాష్ట్ర అధ్యక్షుడు డాక్టర్ ఖాలిద్ ముబష్షిర్ జాఫర్ ఉత్తర్వులు జారీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తమపై నమ్మకంతో బాధ్యతలు అప్పగించడంపై ముబష్షిర్ జాఫర్‌కు కృతజ్ఞతలు తెలిపారు.

రేపు గద్దర్ సంస్మరణ సభ

ఖమ్మం మామిళ్లగూడెం: యూనిటీ ఆఫ్‌మాల ఆధ్వర్యంలో ప్రజా గాయకుడు గద్దర్‌తో పాటు ప్రజాస్వామ్య వాది సహీరుద్దీన్ అలీఖాన్‌ల సంస్మరణ సభ బుధవారం జెడ్పీ మీటింగ్ హాల్‌లో నిర్వహించనున్నట్లు యూనిటీ ఆఫ్‌మాల జిల్లా అధ్యక్ష కార్యదర్శులు కందుల ఉపేందర్, గుమ్మడి కనకరాజు సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. 43వ డివిజన్ కార్పొరేటర్ బీజీ క్లెమైంట్ అధ్యక్షతన జరిగే ఈ సంస్మరణ సభకు అధిక సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని కోరారు.

తమ్మినేని పరామర్శ..

కూసుమంచి: కేశ్వాపురం గ్రామానికి చెందిన నాయకుడు ఇంటూరి వెంకటేశ్వర్లు ఇటీవల మృతిచెందగా సీపీఎం రాష్ట్ర కార్యదర్శి తమ్మినేని వీరభద్రం సోమవారం బాధిత కుటుంబాన్ని పరామర్శించి వెంకటేశ్వర్లు చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. పార్టీ పాలేరు ఇన్‌చార్జ్ బండి రమేష్, సుదర్శన్‌రెడ్డి, వెంకట్రావు, గంగాధర్, వెంకటేశ్వర్లు, కర్ణబాబు, గన్యానాయక్, ప్రజాపంథా మండల కార్యదర్శినాగేశ్వరరావు పాల్గొన్నారు.

జహిరుద్దిన్‌కు నివాళి

ఖమ్మం మామిళ్లగూడెం: సీయాసత్ ఉర్దూ దిన పత్రిక సంపాదకులు జహిరుద్దిన ఖాన్‌కు ఎల్‌హెచ్‌పీఎస్ ఐక్యవేదిక నివాళులర్పించింది. సోమవారం ఖమ్మంలోని సంఘం కార్యాలయంలో ఆయన చిత్రపటానికి పూల మాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో నాయకులు నరేందర్, జంగపల్లి రవి, అబ్దుల్ రెహమాన్, వెంకట్, సంజీవరావు, రాష్ట్ర ఉపాధ్యక్షుడు భద్రూనాయక్, షేక్ నజీమా, వనం నాగయ్య, బండిరవి, అఖిల్, నాగలక్ష్మి, హనుమంతు, ఉపేంద్రబాయి, రవీంద్రనాయక్, జంపానాయక్, కోటేశ్‌నామక్, వీరన్న నాయక్, మదన్‌నాయక్, సతీష్‌నాయక్, నరసింహ నాయక్, మురళి నాయక్ పాల్గొన్నారు.

ఆరోగ్యకేంద్రం సందర్శన

రఘునాథపాలెం: మండలంలోని మంచుకొండ ప్రాథమిక ఆరోగ్యకేంద్రంను సోమవారం జెడ్పీటీసీ మాలోత్ ప్రియాంక సందర్శించారు. వైద్య సేవలు, మందులు పంపిణీ, తదితర వాటిపై ఆరా తీసి వైద్యురాలు డాక్టర్ సంధ్యారాణిని అడిగి తెలుసుకున్నారు. పుటాని తండా సర్పంచ్ బుజ్జి తదితరులు పాల్గొన్నారు.

నగరంలో సినిమాలు

తిరుమల	బేబీ
వినోద	జైలర్
సాయిరాం	జైలర్
ఆదిత్య	బ్రో
శ్రీనివాస	భోళాశంకర్
సుందర్	ఉస్తాద్

- ఖమ్మం గాంధీచౌక్

ఖమ్మం రైతుబజార్, సమీకృత మార్కెట్

కూరగాయలు కేజీ ధర (రూ.ల్లో)		ఆకుకూరల కట్టలు (రూ.ల్లో)	
టమాట	70	బచ్చలికూర	2
వంకాయ	50		10
బెండకాయ	26	పాలకూర	3
పచ్చిమిర్చి	56		20
కాకర	46	చుక్కకూర	3
బీర	46		20
దొండ	30	తోటకూర	2
పొట్లకాయ	30		10
చిక్కుడు	56	గోంగూర	2
గోరుచిక్కుడు	40		10
క్యాబేజీ	26	మెంతికూర	3
క్యాలీఫ్లవర్	46		10
ఆలుగడ్డ	26	కొత్తిమీర	1
చామగడ్డ	48		20
క్యారెట్	50	పుదీన	1
దోసకాయ	54		20
క్యాప్సికం	66	-ఖమ్మం వ్యవసాయం	

గృహలక్ష్మి సర్వే షురూ..

- 20లోగా దరఖాస్తుల పరిశీలన పూర్తి చేయాలని ఆదేశం
- సర్వేపై అధికారులకు అవగాహన
- పారదర్శకంగా ఉండాలని సూచన


ఖమ్మంమయూరిసెంటర్: కేఎంసీలో దరఖాస్తులను ఆన్‌లైన్‌లో నమోదు చేయిస్తున్న అధికారులు

ఖమ్మంమయూరిసెంటర్: గృహలక్ష్మి పథకానికి వచ్చిన దరఖాస్తుల పరిశీలన ఖమ్మం మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో షురూ చేశారు. కేఎంసీ కమిషనర్ ఆదర్శ్ సురభి దరఖాస్తుల పరిశీలనకు సిబ్బందిని, ప్రత్యేక అధికారులను కేటాయించారు. ఈ నెల 20లోపు నగరంలోని 60 డివిజన్లలో దరఖాస్తుల పరిశీలన పూర్తి చేయాలని అధికారులకు, సిబ్బందికి దిశానిర్దేశం చేశారు. గృహలక్ష్మి పథకానికి వచ్చిన దరఖాస్తుల వివరాలను కంప్యూటర్ ఆపరేటర్లు డివిజన్‌ల వారిగా ఆన్‌లైన్‌లో నమోదు చేస్తున్నారు. వాటి ఆధారంగా డివిజన్‌లలో పరిశీలన సిబ్బంది దరఖాస్తుదారుని అడ్రస్ వద్దకు వెళ్లి పరిశీలన చేయనున్నారు. 60 డివిజన్లకు 60 మందిని దరఖాస్తుల పరిశీలకులుగా నియమించగా పది డివిజన్లకు ఓ అధికారిని ప్రత్యేక అధికారిగా కేఎంసీ కమిషనర్ నియమించారు. ప్రత్యేక అధికారులుగా ఏఈఈ, డీఈలు, టౌన్‌ప్లానింగ్ డీసీపీ లకు బాధ్యతలు కేటాయించారు. కేఎంసీ పరిధిలో గృహలక్ష్మి పథకానికి 60 డివిజన్ల నుండి 7,160 దరఖాస్తులు వచ్చాయి. ఈ నెల 14 నుంచి 20 వరకు దరఖాస్తుల పరిశీలన ప్రక్రియ చేపట్టేందుకు కమిషనర్ సిబ్బందికి అధికారులకు సూచనలు చేశారు. దరఖాస్తుల పరిశీలనకు సంబంధించి సోమవారం అధికారులతో సమీక్ష నిర్వహించారు. ప్రత్యేక అధికారులు ఈ వారం రోజుల పాటు నిరంతరం దరఖాస్తుల పరిశీలనను పర్యవేక్షిస్తూ ఉండాలని, ఎప్పటికప్పుడు తమకు నివేదిక ఇవ్వాలని ఆదేశించినట్లు సమాచారం.

రాజకీయ ప్రమేయం లేకుండా విచారణ..

రఘునాథపాలెం: గృహలక్ష్మి దరఖాస్తులకు సర్వే సమయంలో ఎలాంటి రాజకీయ నాయకుల ప్రమేయం లేకుండా పారదర్శకంగా సమాచారం సేకరించాలని రఘునాథపాలెం తహసీల్దార్ లూథర్ విల్సన్ సూచించారు. గృహలక్ష్మి దరఖాస్తుల సర్వేపై తహసీల్దార్ తన కార్యాలయంలో గ్రామ కార్యదర్శులతో అవగాహన సమావేశం నిర్వహించారు. దరఖాస్తులో పొందుపరిచిన ఆధారాలు క్షుణ్ణంగా పరిశీలించాలని, స్థలం ఎలాంటిది అనేది ఆధారాలు లేని వారిని చుట్టు పక్కల నివాసుల నుండి విచారణ చేసి నమోదు, దరఖాస్తుదారులను అక్కడే ఉంచి గుగూల్ మ్యాప్ ఆధారంగా పాటో తీసుకోని అప్‌లోడ్ చేయాలని సూచించారు. ఈనెల 18లోగా పూర్తి చేసి నివేదిక అందించాలన్నారు.


రఘునాథపాలెం: అధికారులకు అవగాహన


నేలకొండపల్లి: సమావేశంలో మాట్లాడుతున్న ఎంపీడీఓ జమలారెడ్డి

ఈ సమావేశంలో ఎంపీడీఓ రామకృష్ణ, పంచాయతీ కార్యదర్శులు పాల్గొన్నారు.

సర్వేపై విమర్శలు రావొద్దు..

నేలకొండపల్లి: గృహలక్ష్మి పథకం దరఖాస్తుల సర్వేపై ఎలాంటి విమర్శలు రావొద్దని, ఎవరి ఒత్తిళ్లకు తలగ్గొకుండా పకడ్బందీగా సర్వే చేపట్టాలని ఎంపీడీఓ కె.జమలారెడ్డి, డిప్యూటీ తహసీల్దార్ ఇమ్రాన్‌లు ఆదేశించారు. మండల రెవెన్యూ కార్యాలయంలో సర్వే పై ప్రత్యేక సమావేశం నిర్వహించారు. సమగ్రంగా ఈ నెల 19 లోపు సర్వే పూర్తి చేయాలని ఆదేశించారు. ఈ సమావేశంలో పంచాయతీ కార్యదర్శులు తదితరులు పాల్గొన్నారు.

నూతన ట్రాన్స్‌ఫార్మర్ల ఏర్పాటు


హైదర్‌సాయిపేటలో ఏర్పాటు చేసిన ట్రాన్స్‌ఫార్మర్ల వద్ద విద్యుత్ అధికారులు, రైతులు

తిరుమలాయపాలెం: ఇటీవల ఆకేరు వరద ఉధృతితో విద్యుత్ ట్రాన్స్‌ఫార్మర్లతో పాటు విద్యుత్ మోటార్లు నీటిలో మునిగిపోయి దెబ్బతినడంతో హైదర్‌సాయిపేట, పడమటితండా, తిప్పారెడ్డిగూడెం, రాకాసితండా, రావిచెట్టుతండా రైతులు తమ గోడుని విద్యుత్ అధికారుల దృష్టికి తెచ్చారు. దీంతో ట్రాన్స్‌కో అధికారులు స్పందించి వరదలు వచ్చినా ఇబ్బందులు తలెత్తకుండా గతంలో ఉన్న సింగల్‌ఫేజ్ ట్రాన్స్ ఫార్మర్లను తొలగించి కొత్త ట్రాన్స్‌ఫార్మర్లను ఏర్పాటు చేశారు. విద్యుత్ శాఖ ఎస్ఈ సురేందర్, డీఈ నాగేశ్వరరావు ఏడీఈ రామకృష్ణ పలుమార్లు ఈ ప్రాంతాన్ని పరిశీలించగా స్థానిక ఎఈ రవికుమార్ ప్రత్యేక శ్రద్ధ తీసుకుని రైతులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా ట్రాన్స్‌ఫార్మర్లు ఏర్పాటు చేయడంలో కృషి చేశారు. అనేక ఏళ్లుగా ఉన్న సమస్యను శాశ్వత పరిష్కారం చేసి తమ కష్టాలు తొలగించడంతో రైతులు సోమవారం విద్యుత్ అధికారులకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. విద్యుత్ అధికారులు చేసిన కృషిని ఎంపీపీ మంగీలాల్, సర్పంచ్ మట్టా కరుణ శ్రీకృష్ణారావు అభినందించారు.

నాయకత్వ లక్షణాలు పెంపు అభినందనీయం


ఖమ్మం సహకారనగర్: మాక్ పోలింగ్‌లో డీసీసీబీ చైర్మన్ నాగభూషణం, పాఠశాల డైరెక్టర్లు

ఖమ్మం సహకారనగర్: విద్యార్థుల్లో నాయకత్వ లక్షణాలు పెంచేలా కార్యక్రమాలు నిర్వహించటం అభినందనీయమని డీసీసీబీ చైర్మన్ కూరాకుల నాగభూషణం అన్నారు. సోమవారం నగరంలోని శ్రీనగర్ కాలనీలోని రెజొనెన్స్ పాఠశాలలో విద్యార్థులకు మాక్ పోలింగ్‌పై నిర్వహించిన అవగాహన కార్యక్రమాన్ని పాఠశాల డైరెక్టర్లు కొండా శ్రీధర్‌రావు, కృష్ణవేణి, కార్పొరేటర్ కొత్తపల్లి నీరజలతో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... భారతదేశ ఎన్నికల విధానం పట్ల అవగాహన కల్పిస్తూ ప్రజాస్వామ్యంలో ఓటు ఎంత విలువైనదో తెలియజేస్తూ విద్యార్థి దశలోనే నాయకత్వ లక్షణాలు అలవర్చుకొనుటకు మాక్ ఎన్నికలు నిర్వహించడం మంచి కార్యక్రమం అన్నారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ యం.ప్రసన్నరావు, ఉపాధ్యాయులు, ఉపాధ్యాయేతర సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు

కార్మికవర్గ పోరాటాలే పర్సకు నివాళి



మాట్లాడుతున్న చంద్రశేఖర్

ఖమ్మంమయూరిసెంటర్: మరణించే చివరి నిమిషం వరకు కార్మికవర్గ ప్రజల కోసం పర్స సత్యనారాయణ పోరాటాలు చేశారని, అలాంటి పోరాటాలు చేయడమే ఆయనకు నిజమైన నివాళి అని సీఐటీయూ మల్కాజ్‌గిరి జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు ఏ.అశోక్, జె.చంద్రశేఖర్‌లు అన్నారు. పర్స సత్యనారాయణ శతజయంతి సందర్భంగా సోమవారం ఖమ్మంలోని సుందరయ్య భవనంలో మేడ్చల్, మల్కాజ్‌గిరి జిల్లా సీఐటీయూ రాజకీయ శిక్షణ తరగతులు నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. సంఘటిత, అసంఘటిత కార్మికుల సంఘాల నాయకులు రాజకీయ శిక్షణలు తర్వాత కార్మికుల సమస్యలపై పోరాటాలు చేయాలన్నారు. దోపిడీ చేస్తున్న బడా పెట్టుబడి దారులకు కొమ్ము కాస్తున్న బీజేపీ ప్రభుత్వంను గద్దె దించాలన్నారు. కేంద్రం అనుసరిస్తున్న వ్యతిరేక విధానాలపై కార్మిక వర్గం ఐక్యంగా ఎదుర్కోవాలన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఆఫీస్ బేరర్స్ జి.శ్రీనివాస్, ఉన్ని కృష్ణన్, గణేష్, శోభ, ఐ.రాజశేఖర్, లింగుస్వామి, రేవతి తదితరులు పాల్గొన్నారు.

మతోన్మాద శక్తులను తరిమికొట్టాలి


మాట్లాడుతున్న రమేష్

ఖమ్మంరూరల్: దేశంలో వర్గాల మధ్య కులాల మధ్య మతోన్మాద శక్తులు ఘర్షణలు ప్రేరేపిస్తున్నాయని మతోన్మాద శక్తులను తరిమికొట్టాలని సీపీఎం జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు బి.రమేష్ అన్నారు. మండలంలోని కొండాపురంలో జరిగిన సీపీఎం నాయకుడు దండ్యాల. సత్యనారాయణ వర్ధంతి సభలో లో ఆయన మాట్లాడారు. నాయకులు టి. వీరభద్రయ్య, వై. వెంకటనారాయణ, పి. మోహన్ రావు, వై.శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

గిరిజన గర్జనను విజయవంతం చేయండి

కూసుమంచి: మైదాన ప్రాంత గిరిజనులకు ప్రత్యేక ఐటీడీఏ ఏర్పాటు చేయాలని కోరుతూ ఈనెల 23న కూసుమంచిలో నిర్వహించే గిరిజనగర్జనను విజయవంతం చేయాలని సంఘం రాష్ట్ర నాయకులు కిషన్ నాయక్ కోరారు. సోమవారం కూసుమంచిలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. ఖమ్మం జిల్లాలో నాలుగు లక్షల మంది గిరిజనులు ఉన్నందున ఐటీడీఏను ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. గిరిజన శక్తి జిల్లా అధ్యక్షుడు జర్పుల శ్రీనివాస్ నాయక్, బాణోత్ కిషన్ నాయక్, నెహ్రూనాయక్, సురభి నాయక్ బీఎస్పీ జిల్లా ఇన్‌చార్జ్ వీసీ వీరస్వామి పాల్గొన్నారు.

తప్పుడు ప్రచారాన్ని తిప్పికొట్టాలి

నేలకొండపల్లి: సోషల్ మీడియా వేదికగా బీజేపీ తప్పుడు ప్రచారాన్ని తిప్పికొట్టాలని సీపీఎం సోషల్ మీడియా రాష్ట్ర కన్వీనర్ పిట్టల రవి పిలుపునిచ్చారు. మండల కేంద్రంలోని రావెళ్ల భవన్ లో సోమవారం సోషల్ మీడియా బాధ్యులు సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మండల కమిటీ కన్వీనర్‌గా గుడపల్లి నవీన్, కో-కన్వీనర్ గా మందడపు మురళీ కృష్ణ తో పాటు 20 మందిని కమిటీ ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. జిల్లా ఇన్‌చార్జ్ విక్రమ్, పాలేరు ఇన్‌చార్జ్ నవీన్‌రెడ్డి, కార్తీక్, రైతు సంఘం నాయకులు గుడవర్తి నాగేశ్వరరావు, ఏటుకూరి రామారావు, కె.వీ.రెడ్డి, మారుతి కొండలరావు, ఇంటూరి అశోక్, దేగల వెంకటేశ్వరరావు, సూర్యానారాయణ, బొడ్డు మధు, కె.కోటేశ్వరీ, కూచపూడి శ్రీదేవి, సామాల మల్లిఖార్జున్‌రావు పాల్గొన్నారు.

జీవితంపై విరక్తితోనే ఆత్మహత్య

నేలకొండపల్లి: మండల కేంద్రంలో ఆదివారం రాత్రి ఉరి వేసుకుని ఆత్మహత్య చేసుకున్న యలమర్తి స్వరూప మృతిపై ఎలాంటి అనుమానాలు లేవని ఆమె అక్క ఉమ తెలిపింది. ఈమేరకు సోమవారం స్థానిక పోలీసులకు ఆమె లేఖ అందజేసింది. భార్యాభర్తల మధ్య గొడవలతో స్వరూప ఒంటరిగా నేలకొండపల్లిలో జీవిస్తోంది. కుటుంబానికి దూరంగా ఉండడంతో జీవితంపై విరక్తితో ఆత్మహత్యకు పాల్పడిందని లేఖలో పేర్కొన్నారు.

అర్హులందరికీ రుణాలు ఇవ్వాలి


రాస్తారోకో చేస్తున్న మైనార్టీలు

రఘునాథపాలెం: అర్హులైన మైనార్టీలందరికీ రుణాలు ఇవ్వాలని డిమాండ్ చేస్తూ మండలంలోని మైనార్టీలు సోమవారం ఖమ్మం-ఇల్లెందు ప్రధాన రహదారిపై రాస్తారోకో నిర్వహించారు. మైనార్టీలకు రూ.1 లక్ష రుణ పథకంలో భాగంగా లబ్ధిదారుల ఎంపిక ప్రక్రియ రఘునాథపాలెంలోని రైతువేదికలో నిర్వహించారు. ఈ మేరకు మండలంకు కేటాయించిన 8 యూనిట్ల లబ్ధిదారుల లాటరీ పద్ధతి ఎంపికను మైనార్టీలు అడ్డుకుని రాస్తారోకో నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... వచ్చిన ఎనిమిది యూనిట్ల డబ్బులను మొత్తం లబ్ధిదారులకు పంచాలని లేనిపక్షంలో మొత్తం మంజూరయిన తర్వాతనే లాటరీ తీయాలని ఆందోళనలకు దిగారు. ఎంపీడీఓ రామకృష్ణ, మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ అఫ్జల్, ఎంపీడీఓ కార్యాలయ సూపరింటెండెంట్‌లు జానిమీయా నచ్చ చేప్పే ప్రయత్నం చేసినా లబ్ధిదారులు వినలేదు. సమాచారం అందుకున్న ఎస్సై కొండలరావు లబ్ధిదారులకు మాట్లాడి సర్దిచెప్పే ప్రయత్నం చేశారు. మంత్రి, కలెక్టర్ దృష్టికి తీసుకెళ్లి వారి సూచనల మేరకు లాటరీ తీస్తామని, ప్రస్తుతం లాటరీ వాయిదా వేస్తున్నట్లు ప్రకటించడంతో లబ్ధిదారులు శాంతించారు.

నిలిచిన 'గాంధీ' ప్రదర్శన

నేలకొండపల్లి: భారత స్వాతంత్ర వజ్రోత్సవాల ముగింపు సందర్భంగా ఈ నెల 14 నుంచి 24 వరకు సినిమా థియేటర్లలో గాంధీ చిత్రం ఉచితంగా ప్రదర్శించేందుకు ఏర్పాట్లు చేయాలని కలెక్టర్ ఆదేశించారు. నేలకొండపల్లి మండల కేంద్రంలోని ఉన్న సాయిబాలాజీ థియేటర్‌లో గాంధీ చిత్రం చూసేందుకు సోమవారం విద్యార్థులతో పాటు, తల్లిదండ్రులు థియేటర్‌కు వచ్చారు. కానీ థియేటర్ల వద్ద ఎలాంటి ఏర్పాట్లు చేయకపోవటం తో పాటు అసలు సినిమా ప్రదర్శనను నిలిపివేశారు. దీంతో వారు నిరాశగా వెనుదిరిగారు. ఇదిలా ఉండగా ముందస్తు ఏర్పాట్లు చేయకపోవటం వలనే చిత్ర ప్రదర్శన నిలిచిపోయిందని విద్యాశాఖ ఉద్యోగులు చెప్పుకుంటున్నారు.

ప్రెస్‌క్లబ్‌లో వైఫై సేవలు


వైఫై సేవలు ప్రారంభిస్తున్న ఆదినారాయణ

ఖమ్మం సహకారనగర్: జర్నలిస్టుల సౌకర్యార్థం ఖమ్మం ప్రెస్‌క్లబ్‌లో వైఫై సేవలను అందుబాటులోకి తీసుకొచ్చారు. ఈ సందర్భంగా టీయూడబ్ల్యూజే(టీజేఎఫ్) జిల్లా అధ్యక్షులు ఆకుతోట ఆదినారాయణ సోమవారం ఈ సేవలను ప్రారంభించి మాట్లాడారు. ఈ కార్యక్రమంలో యూనియన్ జిల్లా ప్రధాన కార్యదర్శి చిర్రా రవి, ప్రెస్‌క్లబ్ అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు గుద్దేటి రమేష్‌బాబు, కోరకొప్పుల రాంబాబుతో పాటు బిక్కి గోపి, జీవన్‌రెడ్డి, టీ.ఎస్.చక్రవర్తి, అశోక్, పానకాల రావు, కృష్ణారావు, ప్రభాకర్‌రెడ్డి, రోశిరెడ్డి, హుస్సేన్ తదితరులు పాల్గొన్నారు.

'శ్రీచైతన్య'లో స్మార్ట్ లివింగ్

ఖమ్మం సహకారనగర్: స్థానిక ఎన్టీఆర్ సర్కిల్ లోని శ్రీ చైతన్య టెక్నో స్కూల్‌లో స్మార్ట్ లివింగ్ కార్యక్రమాన్ని నిర్వహించినట్లు విద్యాసంస్థల చైర్మన్ మల్లెంపాటి శ్రీధర్, డైరెక్టర్ శ్రీవిద్యలు తెలిపారు. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా స్థానిక కార్పొరేటర్ ఎం.శ్రావణి హాజరై మాట్లాడారు. ఈ సందర్భంగా విద్యార్థులకు వక్తృత్వ, వ్యాసరచన, చిత్రలేఖనం, క్రీడా తదితర పోటీలను నిర్వహించారు. డీజీఎం చేతన్, కో ఆర్డినేటర్ కృష్ణారావు, ప్రిన్సిపాల్ మురళీమోహన్, వైస్ ప్రిన్సిపాల్ నివేదిత పాల్గొన్నారు.

పింఛన్లు మంజూరు చేయాలి

తిరుమలాయపాలెం: అర్హులైన పేదలందరికీ కొత్త పింఛన్లు మంజూరు చేయాలని సీపీఎం మండల కార్యదర్శి శ్రీను డిమాండ్ చేశారు. సోమవారం తిరుమలాయపాలెంలో జరిగిన పార్టీ కార్యకర్తల సమావేశంలో మాట్లాడారు. కొత్త పింఛన్లకు మండలంలో వెయ్యిమందికి పైగా దరఖాస్తు చేసుకున్నా ఇంత వరకు వారికి మంజూరు కాక ప్రభుత్వ కార్యాలయాల చుట్టూ తిరుగుతున్నారన్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం పింఛన్లు మంజూరు చేసి పేదలను ఆదుకోకపోతే ఆందోళనలు ఉధృతం చేస్తామని హెచ్చరించారు. నాయకులు యశోద, వీరన్న, నాగేశ్వరరావు, ముత్తయ్య, స్వాతిముత్యం, రాములు తదితరులు పాల్గొన్నారు.

గంజాయి నుంచి యువతను కాపాడాలి

ఖమ్మంమయూరిసెంటర్: నగరంలో యువతను గంజాయి మత్తుకు బానిసలు కాకుండా కాపాడాలని డీవైఎఫ్ఐ ఆధ్వర్యంలో సోమవారం ఏసీపీ గణేష్‌కు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా సంఘ నాయకులు మాట్లాడుతూ గంజాయి మత్తుతో యువత వికృతచేష్టలకు పాల్పడుతున్నారని, వారి జీవితాలు నాశనం అవుతున్నాయన్నారు. ఈ కార్యక్రమంలో సంఘ నాయకులు కె.శ్రీనివాసరావు, రెహమాన్, అనిల్ కుమార్, వెంకటరమణ, రావులపాటి నాగరాజు పాల్గొన్నారు.

త్యాగధనుల ఫలితమే స్వాతంత్ర్యం

ఖమ్మం స్పోర్ట్స్: త్యాగధనుల ఫలితమే భారతదేశంకు స్వాతంత్ర్యం వచ్చిందని ఎంతో మంది సైనికులు తమ ప్రాణాలను ఫణంగా పెట్టారని ఎస్ఆర్ అండ్ బీజీఎన్ఆర్ కళాశాల ప్రిన్సిపాల్ ఎండీ.జకీరుల్లా అన్నారు. సోమవారం కళాశాలలో ఏర్పాటు చేసిన 'మేరా మిట్టి మేరాదేశ్' కార్యక్రమంలో భాగంగా మాజీ సైనికులను ఘనంగా సన్మానించారు. అనంతరం వలీంటర్లతో ప్రతిజ్ఞ చేపించారు. మాజీ సైనికులు ఎస్.రోషయ్య, సీహెచ్. గోపాల్‌రావు, అబ్దుల్ రషీద్, వెంకట సుబ్రహ్మణరాజు, ప్రహ్లాదరెడ్డిలను సన్మానించారు. ఈ కార్యక్రమంలో స్పెషల్ ప్రాసిక్యూటర్ ఫోక్స్ టి.కుమార్ వైస్ ప్రిన్సిపాల్ వెంకటేశ్వరరెడ్డి, జిల్లా ఎన్ఎస్ఎస్ అధికారి ఎన్.శ్రీనివాసరావు, టి.జీవన్‌కుమార్, పీఓలు జాన్ మిల్లన్, సర్వేశ్వరరావు, వెంకన్న పాల్గొన్నారు.

దేశ విభజన సన్నివేశాల ప్రదర్శన

ఖమ్మంగాంధీచౌక్: దేశానికి స్వాతంత్ర్యం సిద్ధించే ముందు జరిగిన పరిణామాలపై చిత్రాలను సోమవారం ఖమ్మం నగరంలోని ప్రధాన తపాలా కార్యాలయంలో ప్రదర్శించారు. మంగళవారం 77వ స్వాతంత్ర్య దినోత్సవాన్ని పురస్కరించుకొని హర్ గర్ తిరంగ్ కార్యక్రమంలో భాగంగా ఈ ప్రదర్శన నిర్వహించారు. హెడ్ పోస్టాఫీస్ పోస్టు మాస్టర్ కె కిరణ్‌కుమార్ రెడ్డి ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో తపాలా సిబ్బంది పాల్గొన్నారు.


న్యాయవాదులకు త్రివర్ణ పతాకాలు అందజేత


ఖమ్మంలీగల్: హర్ ఘర్ తిరంగా కార్యక్రమంలో భాగంగా సోమవారం జిల్లా కోర్టు ఆవరణలో న్యాయవాద పరిషత్ ఆధ్వర్యంలో న్యాయవాదులకు త్రివర్ణ పతాకాలను అందజేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా జడ్జి జగ్జీవన్ కుమార్, జిల్లా జిల్లా బార్ అసోసియేషన్ అధ్యక్షులు కృష్ణారావు, సీనియర్ న్యాయవాదులు హార్కార శ్రీరామరావు, సుగ్గల వెంకటేశ్వరరావు గుప్తా, పువ్వాడ రంగారావు, శరణ్య, భూక్య రమేష్ పాల్గొన్నారు.


ఖమ్మంలీగల్: త్రివర్ణ పతాకాన్ని అందజేస్తున్న జడ్జి


ఖమ్మం స్పోర్ట్స్: మాట్లాడుతున్న జకీరుల్లా


ఖమ్మంగాంధీచౌక్: ప్రదర్శనను తిలకిస్తున్న సీనియర్ సిటిజన్స్, తపాలా వినియోగదారులు


త్రివర్ణ కాంతులలో కలెక్టరేట్ భవన సముదాయం


కాంతులీనుతున్న జెడ్పీ కార్యాలయం

మణిపూర్ అల్లర్లను అరికట్టాలి

ఖమ్మంగాంధీచౌక్: మణిపూర్‌లో జరుగుతున్న అల్లర్లను అరికట్టాలని సోమవారం ఖమ్మం నగరంలో క్రైస్తవ సంఘాలు శాంతి ర్యాలీ నిర్వహించాయి. ఈ సందర్భంగా క్రైస్తవ సంఘాల ప్రతినిధులు మాట్లాడుతూ.. మణిపూర్ ముఖ్యమంత్రి రాజీనామా చేయాలని, దేశ ప్రధాని నరేంద్ర మోదీ స్పందించి మణిపూర్‌లో శాంతియుత వాతావరణాన్ని నెలకొల్పే విధంగా చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ర్యాలీ అనంతరం సంఘాల ప్రతినిధులు కలెక్టర్ వీపీ గౌతమ్‌ను కలిసి వినతి పత్రాని అందించారు. ఈ కార్యక్రమంలో రెవరెండ్ బిషప్ ఉడుమల బాల, బిషప్ ఆఫ్ ఖమ్మం అండ్ వరంగల్ జాన్ కాంతారావు, జిల్లా మహాసేన పాస్టర్స్ ఫెలోషిప్ అధ్యక్షుడు మంద సంజీవరావు, జిల్లా ఐక్యవేదిక అధ్యక్షులు తిమోతి, ప్రతినిధులు సత్యపాల్, ప్రవీణ్, జాకబ్ జాను, తల్లారిపల్లి రమేష్, పాల్ సంజీవరావు, రమేష్, వెంగలం ఇమ్మానియేల్, యాకోబు, క్రైస్తవులు పాల్గొన్నారు.

బాధ్యతారాహిత్యంగా బీజేపీ

నేలకొండపల్లి: మణిపూర్ ఘటనపై బీజేపీ బాధ్యతారాహిత్యంగా వ్యవహరిస్తుందని ఐద్వా జిల్లా కార్యదర్శి మాచర్ల భారతి ఆరోపించారు. మండల కేంద్రంలోని రావెళ్ల భవన్ లో మణిపూర్ ఘటన పై చర్చా వేదిక ను నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడారు... మహిళలపై లైంగిక దాడిని అక్కడి ప్రభుత్వం ఇలాంటి ఘటనలను సర్వసాధారణం అని కొట్టివేయటం సిగ్గుచేటన్నారు. నాయకులు బుగ్గవీటి సరళ, బండి పద్మ, మండల కార్యదర్శి బెల్లం లక్ష్మి, మున్నంగి లక్ష్మి, కె.కోటేశ్వరీ, కూచపూడి శ్రీదేవి, సిరికొండ వెంకట్రావమ్మ , స్వచ్ఛంధ సేవా మహిళ సంఘం బాధ్యులు ప్రభావతి, జయలలిత తదితరులు పాల్గొన్నారు.


ఖమ్మంగాంధీచౌక్: ర్యాలీలో క్రైస్తవులు


నేలకొండపల్లి: మాట్లాడుతున్న భారతి